# ప్రజాజ్యోతి ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్


మంగళవారం | 5 | ఆగస్టు | 2025 | పేజీలు: 6




## గ్రామీణ స్థాయి నుండి అభివృద్ధికి
# సమిష్టిగా కృషి చేయాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి ఆగస్టు 4( ప్రజాజ్యోతి)** జిల్లాలో గ్రామీణ స్థాయి నుండి ప్రజా సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసే విధంగా అధికారులు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావులతో కలిసి మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, ఎ.పి.ఓ.లు, ఇంజనీరింగ్ కన్సల్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, సాంకేతిక సహాయకులతో నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టమ్ (ఎన్.ఎం.ఎం.ఎస్.) నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని గ్రామీణ స్థాయి నుండి అభివృద్ధి కార్యక్రమాలను ప్రణాళికబద్ధంగా చేపట్టి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఎన్.ఎం.ఎం.ఎస్. నిర్వహణలో భాగంగా సాంకేతిక సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించుకోవాలని, ఫొటోలు అప్లోడింగ్, జియో ట్యాగింగ్ సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం పరిధిలో పరిమితి ఉన్న మేరకు మురుగు కాలువల నిర్మాణం, ఇంకుడు గుంతల ఏర్పాటు, మొక్కల పెంపకంలో ఉద్యాన మొక్కల అభివృద్ధిపై దృష్టి సారించాలని, పత్తి పంట సాగులో అంతర పంటగా మునగ సాగు చేసే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని, ఇందులో భాగంగా మండలానికి ముగ్గురు / నలుగురు రైతులను ఎంపిక చేసి పైలెట్ ప్రాజెక్టు క్రింద సాగు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యాలయాలు, అంగన్వాడీ కేంద్రాల సొంత భవనాలు ఉండే విధంగా భవనాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. మండల పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల నిర్వహణకు మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీ కార్యదర్శుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని, నాటిన మొక్కల సంరక్షణ, నీటి సరఫరా సంబంధిత బిల్లులు సమర్పించాలని, సామాజిక ఇంకుడు గుంతల ఏర్పాటును అభివృద్ధి చేయాలని తెలిపారు. విద్యా రంగ అభివృద్ధిలో భాగంగా చేపట్టిన ప్రహారీగోడ నిర్మాణాలను దాదాపుగా పూర్తయ్యాయని, వంటశాల, మూత్రశాలలు లేని పాఠశాలలను గుర్తించి పనులను చేపట్టాలని, బాలురు, బాలికల మూత్రశాలలు వేరువేరుగా ఉండాలని, ప్రభుత్వ పాఠశాలలలో అన్ని సదుపాయాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## తల్లిపాల ప్రాముఖ్యతను
# తెలిపేందుకే వారోత్సవాలు

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో ఆగస్టు 4, (ప్రజా జ్యోతి)** పిల్లలకు తల్లిపాల ప్రాముఖ్య తను చాటి చెప్పేందుకు, వాటి పై అవగాహన కల్పించేందుకు వారోత్సవాలు నిర్వహిస్తున్న ట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. తల్లిపాల వారో త్సవాలు, పోష కాహార దినో త్సవం పోస్టర్లను జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆవిష్కరించారు. సోమవారం కలెక్టరేట్ సమా వేశ మందిరంలో తల్లిపాల వా రోత్సవాలు, పోషకాహార దినో త్సవం పోస్టర్లను జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ శ్యామలాదేవి సంబంధిత అధికారులతో కలి సి ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆగస్టు నెలలో తల్లి పాల వారో త్సవాలు, పోషకాహార దినోత్స వం జరుపుకుంటారని, తల్లి పాల వారోత్సవాలు ఆగస్టు 1 నుండి 7 వరకు జరుపుకుంటా రని, ప్రపంచ తల్లిపాల వారం గా కూడా పిలుస్తారన్నారు. ఈ వారం తల్లి పాల ప్రాముఖ్యత, పిల్లల పెరుగుదలకు తల్లి పాలు

మిగతా 2లో..



6

## రోగులకు మందులు ఎల్లకాలం అందుబాటులో ఉంచాలి



6

## పేదలకు ఇచ్చిన హామీ మేరకు ఆసరా పింఛన్లు పెంచాల్సిందే

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ

## తల్లిపాల ప్రాముఖ్యతను తెలిపేందుకే వారోత్సవాలు

(మొదటి పేజీ తరువాయి... )



ఎంత ముఖ్యమో అవగా హన కల్పించడం జరుగుతుం దని,తల్లి పాల వారోత్సవాలు ప్రపంచవ్యాప్తంగా తల్లిపాలను ప్రోత్సహించడానికి ,శిశువుల ఆరోగ్యాన్ని మెరుగు పరచడా నికి ప్రతి సంవత్సరం ఆగస్టు 1 నుండి 7 వరకు ప్రపంచ తల్లి పాల వారోత్సవం జరుపు కుం టారని అన్నారు. తల్లిపాల ప్రా ముఖ్యత, శిశువులకు తల్లి పాలు అందించడం వల్ల కలిగే ప్ర యోజనాలు, తల్లి పాల పోషక విలువలను గురించి అవగాహా న కల్పించడం ఈ వారోత్సవా ల ముఖ్య ఉద్దేశ్యం అని తెలి పారు.ఈ వారంలో, తల్లి పాల వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజ నా లపై అవగాహన పెంచడానికి, తల్లిపాల గురించి తప్పుడు సమాచారాన్ని తొలగించడానికి, తల్లులకు మద్దతు ఇవ్వడా నికి కార్యక్రమాలు నిర్వహించ డం జరుగుతుందని అన్నారు.

**పోషకాహార దినోత్సవం:**

ఆగస్టు నెలలో పోషకాహార దినోత్సవం కూడా జరుపు కుంటారని కలెక్టర్ రాజర్షి షా తెలిపారు.ఇది సాధారణంగా పోషకాహారం ప్రాముఖ్యతను, పిల్లల పెరుగుదలకు అవసర మైన పోషకాహారం గురించి అ వగాహన కల్పించడానికి ఈ కా ర్యక్రమాలు చేపట్టడం జరుగు తుందని, తల్లి పాలే శిశువుల కు మొదటి ఆరు నెలల వరకు ఉత్తమమైన ఆహారం అని అన్నారు.తల్లి పాలల్లో శిశువు ఎదుగుదలకు అవసరమైన అ న్ని పోషకాలు ఉంటాయని, తల్లి పాల వల్ల శిశు వులకు రో గనిరోధక శక్తి పెరుగుతుందని, అంటువ్యాధుల నుండి రక్షణ లభిస్తుందని,తల్లులు కూడా తమ ఆరోగ్యాన్ని కాపాడు కో వడానికి తల్లి పాలు ఎంతో అవసరం అన్నారు. ప్రభుత్వా లు , ఆరోగ్య సంస్థలు తల్లి పా ల ప్రాముఖ్యతను తెలియజే యడానికి, తల్లి పాల సంస్కృ తిని ప్రోత్సహించడానికి అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెలలో చేపట్టే కార్యక్రమాల ను విజయవంతం చేయాలనీ, గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.

## పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన

**బెజ్జూర్ ఆగస్టు4 (ప్రజాజ్యోతి):** మండలంలోని సల్గుపల్లి ఆశ్రమ పాఠశాలలో సోమవారం పోలీసుల ఆధ్వర్యంలో కళాజాత బృందంచే అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డ్రంక్ డ్రైం, గంజాయి, మట్కా, గుడంబా, చేడువ్యాసనాల బారినా పడవద్ధని తేలిపారు. సిసికేమేరాలతో నేరార నియంత్రణకు ఎంతగానోఉపయెగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సర్తాజ్ పాషా సిబ్బంది పాల్గొన్నారు.

## దేశీ దారు రవాణా చేస్తున్న వ్యక్తి అరేస్ట్

**ఆదిలాబాద్ టౌన్, ఆగష్టు 4, (ప్రజా జ్యోతి)** అక్రమంగా మహారాష్ట్ర కు చెందిన దేశీ దారు మద్యం రవాణా చేస్తున్న వ్యక్తి అరేస్ట్ చేసి రిమాండ్ కు తరలించి న ట్టు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ రేండ్ల వి జేందర్ ఒక ప్రకటనలో తెలిపా రు. తాంసి మండలం బండల్ నాగాపూర్ గ్రామానికి చెందిన అగ్గి మల్లరవి దాదాపు రూ 4500 విలువ గల 90 మిల్లీ లీటర్ల పరిమాణం గల 100 బాటిళ్ల అనుమతి లేని మహా రాష్ట్ర మద్యం దేశీదారు ను తన మోటార్ సైకిల్ పై మహా రాష్ట్ర నుంచి తెలంగాణ రా ష్ట్రం లో కి తెస్తుండగా కామా యి ఎక్స్ రోడ్డు వద్ద దాడి చేసి పెట్టుకున్నట్లు తెలిపారు. ఈ దాడిలో ఎక్సైజ్ సిబ్బంది నాన క్ సింగ్, ధన్ రాజ్, శ్రీధర్ తది తరులు పాల్గొన్నట్లు తెలిపారు.



## షిటీం మఫ్టీలో తిరుగుతుంటారు దొరికితే అంతే సంగతీ

**ఆసిఫాబాద్ ఆగస్టు 4 (ప్రజాజ్యోతి)** ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని బాలుర పాఠశాల, ఆసిఫాబాద్లో జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్, ఏఎస్పి చిత్తరంజన్ ఆదేశాల మేరకు సోమవారం షీటీం ఆధ్వర్యంలో మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ,షీ టీం సభ్యులు బాలురకు పలు అంశాలపై ముఖ్యంగా ఫోక్సో చట్టం మహిళలకు ఉన్న ప్రొటెక్షన్ చట్టాలు వివరించారు. విద్యార్థులు శ్రద్ధగా చదువుకోవాలని సూచించారు. ఎన్డి పిఎస్ యాక్ట్ గురించి వాటి చట్టాలు పనిష్మెంట్,ఆపద సమయంలో ఎలా స్పందించాలి, డయల్ 100, సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు, ఈవ్ టీసింగ్, సైబర్ క్రైమ్ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. షీటీం మఫ్టీలో తిరుగుతున్నందున అమ్మాయిలను వేధింపులకు గురి చేసే, అబ్బాయిల పట్ల పోలీస్ శాఖ కఠినంగా వ్యవహరిస్తుందని, ఎవరికి తెలియ కుండా షిటీం మఫ్టీలో తిరుగుతుంటారని తెలిపారు. వేధింపులకు గురి చేసే వారి సమాచారం తెలిస్తే ,ఆసిఫాబాద్ షీటీంకి సమాచారం అందించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో హెడ్మాస్టర్ సుభాష్ రాథోడ్, అధ్యాపక బృందం, సిబ్బంది, షీటీం సిబ్బంది స్వప్న, రజిని, దినేష్ పాల్గొన్నారు.





## కీచక ఉపాధ్యాయుడి రిమాండ్

**చెన్నూరు, ఆగస్టు 4 (ప్రజాజ్యోతి)** కోటపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థినీల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన కీచక ప్రధానోపాధ్యాయుడు అశోక్ ని ఎట్టకేలకు పోలీసులు రిమాండుకు తరలించారు. విద్యా బుద్దులు నేర్పాల్సిన ఉపాధ్యాయుడే కీచకుడిగా మారి ఆశ్రమ పాఠశాల విద్యార్థినీల పట్ల అసభ్య ప్రవర్తనపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ విద్యార్థినీలు కోటపల్లి ప్రధాన రహదారిపై బైటాయించి ఆందోళన చెపట్టిన విషయం పాఠకులకు విధితమే. ఇందులో భాగంగా ఇటీవలే ప్రజాజ్యోతి దినపత్రికలో ప్రచురితం అయిన 'గిరిజన విద్యార్థినీల ఆవేదన మరిచినట్లేనా' అనే కథనంపై అధికారులు స్పందిస్తూ విద్యార్థినీల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ప్రధానోపాధ్యాయుడు అశోక్ పై కోటపల్లి పోలీసులు ఫోక్సో కేసు నమోదు చేసి రిమాండుకు తరలించారు. విద్యార్థినీల పట్ల ప్రధానోపాధ్యాయుడు అశోక్ అసభ్య ప్రవర్తనపై ప్రత్యేక దర్యాప్తు నిర్వహించిన డిఎండబ్ల్యూవో రాజేశ్వరి, కేసు నమోదు చేసి రిమాం డుకు తరలించిన కోటపల్లి పోలీసుల తీరుపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ, విద్యార్థినీల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ప్రధానోపాధ్యాయుడు అశోక్ పై కఠిన చర్యలు చేపట్టాలని మహిళా సంఘ నేతలు, విద్యార్థి సంఘాలు కోరుతున్నారు.


ప్రజాజ్యోతి

గిరిజన విద్యార్థినీల గోడు మరిచినట్లేనా



## కాంగ్రెస్ పార్టీ ఇచ్చోడ మండల అధ్యక్షుడిని పరామర్శించిన ఆత్రం సుగుణక్క

**ఇచ్చోడ రూరల్, ఆగస్టు 4 (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ పార్టీ ఇచ్చోడ మండల అధ్యక్షుడు కళ్యెం నారాయణ రెడ్డిని టీ పీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణ క్క పరామ ర్శించారు. ఇటీవల కోతుల దా డిలో కాలు విరిగి ఆస్పత్రిలో చికిత్స పొందిన అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుం టున్నాడు. సోమవారం వారి నివాసానికి వెళ్లిన సుగుణక్క ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మండల అధ్యక్షులుగా పార్టీకి చేసిన సేవలు అపారమైనవని, ఈ సమయంలో ఆయనకు శరీ రంగా, మానసికంగా ధైర్యాన్ని ఇవ్వడం ప్రతి కార్యకర్త బాధ్యత అని తెలిపారు. సుగుణక్క వెంట ఎస్టీ సెల్ రాష్ట్ర కన్వీనర్ జాదవ్ సునిల్, బోథ్ నియోజకవర్గ మైనార్టీ చైర్మన్ ము-స్తా ఫా, గుడి హత్నూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కరు ణాకర్, ఆత్మ డైరెక్టర్ కోసుద్దీన్, ప్రవీణ్ రెడ్డి, మజీద్ ఖాన్, మధుకర్, మాధవ్ తదితరులు పాల్గొన్నారు.



### పోలీస్ విభాగంపై నమ్మకం పెంచే విధంగా

## ప్రజలతో సన్నిహిత్యం కలిగిన రీతిలో పనిచేయాలి

**ఆసిఫాబాద్, ఆగస్టు 4 (ప్రజాజ్యోతి )** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో ఆసిఫాబాద్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా కొత్తగా బాధ్యతలు స్వీకరించిన పి.బాలాజీ వరప్రసాద్, రెబ్బెన సర్కిల్ ఇన్స్పెక్టర్గా బాధ్యతలు చేపట్టిన ఎం.సంజయ్లు జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ని జిల్లా పోలీస్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఇన్స్పెక్టర్లను అభినందిస్తూ, వారికి శుభాకాంక్షలు తెలిపారు. సర్కిల్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నిరోధం, నిషేధిత పదార్థాల రవాణాపై కఠిన చర్యలు, సమాజంలో పోలీస్ విభాగంపై నమ్మకం పెంచే విధంగా ప్రజలతో సాన్నిహిత్యం కలిగిన రీతిలో పనిచేయాలని సూచ నలు చేశారు. కమ్యూనిటీ పోలీసింగ్, రోడ్డు భద్రత, మహిళా భద్రత, యువతలో మాదకద్రవ్యాలపై అవగాహన కల్పించే కార్యక్రమాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎస్పీ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వారికి ఆదేశించారు.



# గౌరపూర్ ఉపాధ్యాయుడికి రాష్ట్రపతి నుంచి పిలుపు





**ఆదిలాబాద్ బ్యూరో ఆగష్టు 4, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం గౌరపూర్ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్రం బోధించే ఉపా ధ్యాయుడు తొడసం కైలాస్ మాస్టర్ కి అరుదైన అవకాశం దక్కింది. ఈ నెల 15 తేదీన సాయంత్రం ఏర్పాటు చేసే రా ష్ట్రపతి విందులో పాల్గొనేందు కు తొడసం కైలాస్ మాస్టర్ కి ఈ అరుదైన అవకాశం దక్కిం ది. సోమవారం ఉదయం రా ష్ట్రపతి భవన్ నుండి వచ్చిన లేఖను కైలాస్ స్వగ్రామమైన వాఘాపూర్ కు సబ్ డివిజనల్ ఇన్స్పెక్టర్ నిర్మల్ సందీప్, పబ్లిక్ రిలేషన్ ఇన్స్పెక్టర్ పో స్టల్ డిపార్ట్ మెంట్ ఆదిలా బాద్ మహేష్, ఆదిలాబాద్ పోస్ట్ మెన్ ప్రణయ్, వాఘా పూర్ పోస్ట్ మాస్టర్ సాయి, ఎం ఓ నిర్మల్ మునీర్, ఆహ్వానం ఆఫీసర్ వచ్చి కైలాస్ కు రాష్ట్ర పతి లేఖను అందించారు. తొ డసం కైలాస్ గతంలో తన మా తృ భాష అయిన గోండి భాష లో "పండోక్న మహాభారత్ కథ" పేరుతో మహాభారతాన్ని గోండి భాషలో అనువదించి పుస్తకాన్ని ఆవిష్కరించారు. కేవలం నాలుగు నెలల్లోనే మ హాభారతాన్ని గోండి భాషలో అది కూడ తన మొబైల్ ఫోన్ లో నే టైప్ చేశారు. ఈ పుస్తకంలో గతంలో వాడ బడి ప్రస్తుతం వాడుకలో లేకుండా పోయి అంతరించే ప్రమాదంలో ఉన్న గోండి పదాలని వెలికి తీసి తన పుస్తకంలో రాశారు. దాంతో మాజీ ఉప రాష్ట్రపతి వెంక య్యనాయుడు నుండి మన్నన పొందారు. గోండి భాషలో మొ ట్టమొదటి సారిగా ఒక కృత్రిమ మేధ యాంకర్ "సుంగల్ తు ర్పో" మరియు "నెలేంజ్" ను సృష్టించి వార్తలు తయారు చేసి యూట్యూబ్ మాధ్యమం లో ప్రచురించారు. ఇంకా అనేక కథలను తయారు చేసి కృత్రి మ మేధ ద్వారా చదివించి తన యూట్యూబ్ ఛానల్ లో పోస్ట్ చేశారు. అలా కనుమరుగయ్యే ప్రమాదంలో ఉన్న పదాలను ఉపయోగించి వాడుకలోకి తె చ్చి ప్రజలకు అందించారు. అం తేకాకుండా గోండి, కొలామి, తెలుగు, ఇంగ్లీషు, హిందీ భాషల్లో కలుపుకొని ఇప్పటి వరకు 330కి పైగా పాటలు రాసి వాటిని ఎ%×% తో పాడించి రికార్డ్ సృష్టించారు. తాను స్వ రపరిచిన పాటలను యూ ట్యూబ్, ఇన్స్టాగ్రామ్, ఫేస్బు క్, లలో పోస్ట్ చేశారు. ఆ పాట లు విన్న ఆదివాసీ యువతి, యువకుల నుండి మంచి స్పం దన లభించింది. పాటలు యు వకులను, పెద్దలకు ఆలోచింప చేసేవిగా ఉన్నాయని స్పందన లభించింది. దేశ ప్రధాని ప్రధాని మోదీ తన 119 వ మన్ కీబాత్ కార్యక్రమంలో తొడసం కైలా స్ సేవలని కొనియాడుతూ ప్ర శంసించారు. టెక్నాలజీ విని యోగంలో భారీతీయులు ఏం తక్కువ కాదని ఆ సందర్భంగా కైలాస్ సేవలని ప్రశంసించారు. దాంతో కైలాస్ అందరి దృష్టిలో పడ్డారు. అప్పటివరకు కైలాస్ తన పనేదో తాను చేసుకుం టూ వచ్చారు. కైలాస్ ప్రధాని దృష్టిలోకి రావడంతో కైలాస్ ను స్ఫూర్తిగా తీసుకుని చాల మంది య- ువకులు రచనల వైపు అడుగులు వేస్తున్నారు. గోండి భాష చదవడంలోని ఇ బ్బందులను గుర్తించి తొడసం కైలాస్ వినూత్నంగా ఆలోచిం చి రాసిన టెక్స్ట్ ను చదివేది ఏ దైనా ఉందా అని నెట్ లో సెర్చ్ చేసిన తరువాత కొన్ని అప్లికేష న్ లతో పరీక్షించిన తరువాత గోండి భాషను స్పష్టంగా చదివే అప్లికేషన్ కనుగొని దాంతో గోం డి భాషను డెవలప్ చేశారు. కైలాస్ కు ఈ అరుదైన అవకా శం దక్కడంతో వాఘాపూర్ గ్రా మస్తులందరూ తరలి వచ్చి కైలాస్‌ను శాలువాతో సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు చిలుకూరి సురేందర్ రెడ్డి, నక్కల పోతారెడ్డి, వాఘా పూర్ పాఠశాల ప్రధానోపాధ్యా యులు నాగేందర్, వాఘాపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపా ధ్యాయులు సాహేబ్ రావు, గోం డ్వానా సాహిత్య అకాడమీ అ ధ్యక్షులు కోరెంగ దౌలత్ రావు, వైజాపూర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# కళ్లెం నారాయణ రెడ్డిని పరామర్శించిన గ్రంథాలయ సంస్థ చైర్మన్



**ఇచ్చోడ రూరల్, ఆగష్టు 4, (ప్రజా జ్యోతి)** ఇచ్చోడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కళ్లెం నారా యణ రెడ్డి కి ఐదు రోజుల క్రి తం కాలుకు ఫ్రాక్చర్ కావడం తో డాక్టర్ ఆదేశాల మేరకు 40 రోజులు రెస్ట్ తీసుకోవాలని చె ప్పడంతో ఇంట్లోనే విశ్రాంతి తీసుకుంటున్న కళ్లెం నారాయ ణ రెడ్డి సోమవారం జిల్లా గ్రం థాలయ సంస్థ చైర్మన్ మల్లె పూల నర్సయ్య పరామర్శించా రు. ఆయన ఆరోగ్యం పట్ల అ డిగి తెలుసుకున్నారు. అదిలా బాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నర్సయ్య తో పాటు సిరికొండ మాజీ జెడ్పిటిసి స భ్యులు కుమ్ర చంద్రకళ రఘు రాం, కాంగ్రెస్ పార్టీ సిరికొండ మండల అధ్యక్షులు షేక్ ఇమా మ్, బజార్ హత్నూర్ మండల అధ్యక్షులు జల్కే పాండురంగ్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు మా ధవ్ పటేల్, రిమ్మ సర్పంచ్ అనిల్ కుమార్, ప్రధాన కార్య దర్శి బొడ్డు నవీన్, సీనియర్ నాయకులు షేక్ ఇమామ్, కం చం లక్ష్మణ్, మాజీ సర్పంచ్ ల చ్చు, సదానందం, జక్తప్, ఈశ్వ ర్, మంతుపటేల్, ఎండి రషీద్, సుభాష్, షఫీ, తదితరులు ప రామర్శించిన వారిలో ఉన్నా రు.

# నిర్లక్ష్యంగా వాహనాన్ని నడిపి వ్యక్తి మరణానికి కారణమైన ట్రాక్టర్ డ్రైవర్‌కు 8 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష

**11వేల జరిమానా**

**తీర్పు వెలువరించిన సీనియర్ సివిల్ జడ్జి, అసిస్టెంట్ సెషన్స్ న్యాయమూర్తి సీఎం రాజ్యల క్ష్మి**

**ముద్దాయికి శిక్ష పడడంలో ప్ర తిభ కనబరిచిన సిబ్బందిని అ భినందించిన జిల్లా ఎస్పీ అఖి ల్ మహాజన్**

**ఆదిలాబాద్ బ్యూరో ఆగష్టు 4, (ప్రజా జ్యోతి)** తేదీ 26- 7 -2021 సంవత్సరం ఆదిలాబాద్ ఒకటో పట్టణ పో లీస్ స్టేషన్ లో బాధితునితండ్రి అబ్దుల్ హమీద్ ఫిర్యాదు చేయగా, బాధితుడు నవీద్ అహ్మద్ ఉదయం 11 గంటలకు స్థానిక ఆదిలాబాద్ పట్టణం లోని రైతు బజార్‌లో కూరగాయలు తీసుకొని రామ్ నగర్‌లోని తన ఇంటికి వెలుతు ఒడగా, కలెక్టర్ చౌరస్తా వద్ద నింది తుడు సురేతర్ సంతోష్(50), రణదివ్యానగర్ ఆదిలాబాద్, నిర్లక్ష్యంగా ట్రాక్టర్ నడుపుతూ బాధితుని కి వెనక నుండి ప్ర మాదం చేయగా బాధితుడు సంఘటనా స్థలంలో తీవ్ర రక్త స్రావంతో తలకు, నడుము ప్రాంతంలో గాయాలు అయి ఆసుపత్రికి తరలిం చగా మరణించడం జరిగిందని కోర్టు లైసె న్ అధికారి ఎం గంగా సింగ్ తెలిపారు. ఈ ఘటనలో బాధి తుని తండ్రి ఫిర్యాదు మేరకు ఆదిలాబాద్ ఒకటో పట్టణ పో లీస్ స్టేషన్ లో కేసు నమోదు అయి విచారణ జరిపి కోర్టులో చార్జిషీటు దాఖలు చేయగా, కోర్టు డ్యూటీ అధికారి ఎం అశో క్ ఎనిమిది మంది సాక్షులను కోర్టులో ప్రవేశ పెట్టగా, పి పి షా హినా సుల్తానా గారు కేసును వాదించగా, సోమవారం సీని యర్ సివిల్ జడ్జి, అసిస్టెంట్ సెషన్స్ న్యాయమూర్తి సీఎం రాజ్యలక్ష్మి తీర్పును వెలువరి స్తూ ముద్దాయి సంతోష్ కు ఎనిమిది సంవత్సరముల కఠి న కారాగార శిక్ష తో పాటు రూ 11వేల జరిమానా విధించడం జరిగిందని, వాహన యజమా ని బ్రహ్మకంటి శివమణి(25), ట్రాక్టర్ యజమానికి వెయ్యి రూపాయల జరిమానా విధిం చడం జరిగిందని కోర్టు లైసెన్ అధికారి ఏం గంగా సింగ్ తెలి పారు. నేరస్తులకు శిక్షలు పడ డంలో తమ వంతు పాత్ర పో షించిన ప్రస్తుత వన్ టౌన్ సిఐ బి సునీల్ కుమార్, కోర్టు మాని టరింగ్ ఆఫీసర్ ఎస్ ఎ బాకీ, కోర్టు లైసెన్ అధికారి ఏం గంగా సింగ్, కోర్టు డ్యూటీ అధికారి ఎం అశోక్ లను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

# ప్రజా వాణి అర్జీలు పరిష్కరిం చాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ప్రజావాణి లో 112 దరఖాస్తు లు**



**ఆదిలాబాద్ బ్యూరో ఆగష్టు 4, (ప్రజా జ్యోతి)** ప్రజా వాణిలో వచ్చిన దరఖా స్తులను క్షుణ్ణంగా పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదే శించారు.ప్రతీ సోమవారం ని ర్వహించే ప్రజావాణిలో భాగం గా కలెక్టరేట్ సమావేశ మంది రంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలను జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ శ్యామలాదేవిలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజా ఫిర్యాదులలో 112 ఫిర్యాదులను స్వీకరించి సంబంధిత శాఖలకు ఇస్తూ తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఆయా శాఖల అర్జీలు పెన్షన్, ఇందిరమ్మ ఇళ్లు, రహదారులు, విద్య, వైద్యం, మున్సిపాలిటీ, డిడబ్లువో, రెవెన్యూ తదితర దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని అన్నారు. ఈ గ్రీవెన్స్‌లో ఆర్డీఓ స్రవంతి, ఆయా శాఖల జిల్లా అధికారులు, రెవె న్యూ సిబ్బంది పా ల్గొన్నారు.

# సత్నాలలో ఘనంగా పాయల శంకర్‌కి జన్మదినోత్సవ వేడుక లు



**ఆదిలాబాద్ టౌన్, ఆగష్టు 4, (ప్రజా జ్యోతి)** కొత్తగా ఏర్పడిన సాత్నాల మం డల కేంద్రంలో సోమవారం అ దిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ జన్మదిన వేడుకలు ఘ నంగా నిర్వహించారు. మెంతం సురేష్ బీజేపీ సీనియర్ నాయ కులు ఆధ్వర్యంలో ఈ జన్మ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు అస్తక్ సుభాష్, సీనియర్ నాయకుడు ఉగ్గి వసంత్, సత్నాల పిఏసి ఎస్ చైర్మన్ రాథోడ్ రోహిదాస్, బిజెపి జెడ్పిటిసి ఇన్చార్జ్ పోత రాజు రమేష్, దోడ అశోక్, పంద్రారాము, కుంచాల మహేష్ పాల్గొన్నారు.

# ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



**దండేపల్లి, ఆగష్టు 4 (ప్రజాజ్యోతి)** మండలంలోని గూడెం సెక్టార్లో గల ధర్మరావుపేట సెంటర్లో సోమవారం తల్లిపాలవారోత్సవాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లక్షెట్టిపేట ప్రాజెక్ట్ సీడీపీఓ రేష్మ మాట్లాడుతూ డెలివరీ అయిన తరువాత ఒక గంట లోపు వచ్చేపాలను ముర్రుపాలు అంటారని ఆ పాలలో రోగనిరోధక శక్తి ఎక్కువగా ఉంటుం దన్నారు. ఈ పాలు తాగడం వలన పిల్లలలో జ్ఞాపకశక్తి పెరుగుతుందని పిల్లలు ఆరోగ్యంగా ఉంటారన్నారు అలాగే తల్లులకు డెలివరీ తర్వాత వచ్చే ఆరోగ్య సమస్యలు ఏమి రావని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలకు సీమంతాలు నిర్వహించి,పిల్లలకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ రేష్మ, సూపర్వైజర్, వెంకటలక్ష్మి,పంచాయతీ కార్యదర్శి సనంద, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం శ్రీనివాసరావు అలాగే అంగన్వాడీ టీచర్స్ ప్రసన్న, సువర్ణ, భాగ్య, విజయ, ఆశ, లలిత మరియు గర్భిణీలు, బాలింతలు,పాల్గొన్నారు.

## గిరిజనుల సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి

**ఉట్నూర్ సమగ్ర గిరిజన అభి వృద్ధి సంస్థ ఎ.ఓ. దామోదర్ స్వామి**



**ఆదిలాబాద్ బ్యూరో,ఆగస్టు 4, (ప్రజా జ్యోతి)** గిరిజనుల సమస్యల పరిష్కా రం పై అధికారుల సమన్వ యంతో ప్రత్యేక దృష్టి సారిం చడం జరుగుతుందని ఉట్నూ ర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఎ.ఓ. దామోదర్ స్వామి అన్నారు. సోమవారం సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ కార్యా లయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్య క్రమంలో వివిధ ప్రాంతాల నుం డి వచ్చిన ప్రజల అర్జీలను స్వీకరించారు. ఉట్నూరు మం డలం మార్కగూడ గ్రామానికి చెందిన కనక భగవంతు వ్యవ సాయ సాగు కొరకు సోలార్ మంజూరు చేయాలని, సాత్నాల మండలం పాలయి తండా గ్రామానికి చెందిన సోము తనకు ఆర్ఓఎఫ్ఆర్. పట్టా ఇప్పించాలని కోరడంతో పాటు పింఛన్, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, స్వయం ఉపాధి పథకాల మంజూరు, వ్యవసా య, రెవెన్యూ శాఖలకు సంబం ధించిన వివిధ రకాల సమస్య లను పరిష్కరించాలని దర ఖాస్తుదారులు అర్జీలు సమ ర్పించారు. ఈ సందర్భంగా ఎ.ఓ. మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరాస్తులను సం బంధిత శాఖల అధికారుల సమన్వయంతో త్వరితగతిన ప రిష్కరించే విధంగా చర్యలు తీ సుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎ.పి.ఓ. (పివిటిజి) మెస్రం మనోహర్, పి.హెచ్.ఓ. సందీప్ కుమార్, సంబంధిత అధికారులు తది తరులు పాల్గొన్నారు.

## రిమ్స్ ఆస్పత్రిలో బాధితులను పరామర్శించిన ఆత్రం సుగుణ క్క



**ఆదిలాబాద్ బ్యూరో, ఆగస్టు 4, (ప్రజా జ్యోతి)** బోథ్ మండలం పిప్పల్ ధరి గ్రామానికి చెందిన తొడసం సోనేరావు ఇంట్లో ఆది వారం సిలిండర్ నుంచి గ్యాస్ లీకై ప్రమాదవశాత్తు మంటలు చెలరేగి ఆరుగురికి గాయాల య్యాయి. సోనేరావుతో సహా మరో అయిదుగురు తొడసం లక్ష్మణ్, బాపురావు, షేర్రావు, గంగాప్రసాద్, మహేష్‌లను రిమ్స్ ఆసుపత్రిలో చికి త్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగు ణక్క, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్ర ధాన కార్యదర్శి బోరంచు శ్రీకాం త్ రెడ్డి సోమవారం ఆసుపత్రికి వెళ్లి బాధితులను పరామర్శిం చారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నా రు. వారికి అందుతున్న వైద్య సేవలను రిమ్స్ డైరెక్టర్ జైసిం రాథోడ్ ను అడిగి తెలుసుకు న్నారు. బాధితులకు మెరుగైన చికిత్స అందించాలని కోరారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర కన్వీనర్ సునిల్ జాదవ్, మావల మండల అధ్యక్షు డు ధర్మపురి చంద్ర శేఖర్, సీని యర్ నాయకులు నలిమేల నవీన్ రెడ్డి, పరంకుశం వెంకటే ష్ తదితరులు ఉన్నారు.

## ఇళ్ల నిర్మాణ పురోగతిని పరిశీలించిన వాంకిడి మండల అధ్యక్షులు నారాయణ

**వాంకిడి, ఆగస్టు 4 (ప్రజాజ్యోతి )** వాంకిడి మండలంలోని ఖమన గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని వాంకిడి మండల అధ్యక్షులు గుర్నులే నారాయణ సోమవారం పరిశీలిం చారు. ఇందిరమ్మ లబ్ధిదారులు వేగంగా ఇండ్ల నిర్మాణం పూర్తి చేయాలనీ , ఏమైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. కార్యక్ర మంలో కాంగ్రెస్ నేతలు తిరుపతి, గంగాధర్.అరుణ్. రమేష్ జల్పాతా రావు, లబ్ధిదారులుఇళ్ల నిర్మాణ పురోగతిని పరిశీలించిన వాంకిడి మండల అధ్యక్షులు నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలి



**దండేపల్లి ఆగస్టు 4 (ప్రజాజ్యోతి)** వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్ అన్నారు. సోమవారం దండపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పీహెచ్సీ)తో పాటు జన్నారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించి ఎలాంటి అనుమతి లేకుండా సెలవులో ఉన్న జన్నారం పీహెచ్ సీ వైద్యురాలు లక్ష్మికి షోకాజు నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా డీఎం అండ్ హెచ్ఓ వైద్యాధికారులకు, పారామెడికల్ సిబ్బందికి, సూపర్ వైజర్లకు సూచనలిచ్చారు. పీహెచ్సీలలో, సబ్ సెంటర్లలో వైద్యులు, వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని, సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నందున ఎలాంటి సెలవులుండవని, అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే సెలవులు తీసుకోవాలని, మంజూరు చేసుకోవాలన్నారు.

**అవసరమున్న చోట వైద్య శిభిరాలు**

సీజనల్ వ్యాధులు ప్రభావిత గ్రామాలలో వైద్య శిభిరాలు ఏర్పాటు చేయాలని డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ హరీష్ రాజ్ కోరారు. వైద్య శిబిరం ఏర్పాటు చేసే గ్రామాల్లో ముందుగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, ఈ శిబిరము పెట్టినప్పుడు గ్రామపంచాయతీ సిబ్బంది, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు అందుబాటులో ఉంటూ ఇంటింటికి తిరిగి రోగులను గుర్తించి శిభిరాలకు సహకరించేలా చూడాలని కోరారు. అదేవిధంగా పరిసరాల పరిశు భ్రత, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని కోరారు. కీటక జనిత వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా ప్రబలే అవకాశం ఉన్నందున ముందస్తు చర్యల్లో భాగంగా గ్రామపంచాయతీ సెక్రటరీ ద్వారా గ్రామాలలో పరిసరాల పరిశుభ్రతపైన, దోమలు నిలువ లేకుండా, దోమలార్వాలు ఉండకుండా చర్యలు చేపట్టాలని, ఫాగింగ్ కార్యక్రమాలు చేయాలని డ్రైడే ప్రతి వారంలో రెండు రోజుల పాటు (మంగళ, శు క్రవారం) చేయాలని, అన్ని విభాగాలతో సమన్వయం చేసుకుంటూ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

**ఆశ్రమ, రెసిడెన్షియల్ పాఠశాలల్లో వైద్య శిబిరాలు**

పీహెచ్సీల పరిధిలోని ఆశ్రమ పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలను వైద్యులు, సూపర్వైజర్లు, ఆరోగ్య కార్యకర్తలు సందర్శించాలని డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ హరీష్ రాజ్ ఆదేశించారు. వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం, విద్యార్థులకు అందిస్తున్న భోజనము, వంటగదిని పరిశీలించి వంట చేసే వారికి పరిశుభ్రతపై అవగాహన కలిగిం చాలన్నారు. ఫార్మసిస్టులందరూ ఈ సంజీవనిలో నమోదు చేయాలని, ఉప కేంద్రంల వారీగా మందులను అందజేయాలని, పరీక్షలు చేసి వైద్యం అందించాలన్నారు.

## వాంకిడి మండల పలు సమస్యలు మీనాక్షి నటరాజన్‌కి చేరువ

**ఆసిఫాబాద్, ఆగస్టు 4 (ప్రజాజ్యోతి):** చలో ఢిల్లీ కార్యక్రమంలో భాగంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ గురించి జరగబోయే మహాధర్నలో భాగంగా ఏఐసిసి ఇన్చార్జి మీనాక్షి నటరాజ్యంని ఢిల్లీకు బయలు దేరుతూ కలిసిన కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు ప్రశాంత్, ఓబిసి ప్రెసిడెంట్ జబోరే గణేష్ ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ కి మండలంలోని పలు సమస్యలు వివరించగ దానికి వారు అనుకూలంగా స్పందించడం జరిగిందని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని నాయకులు ప్రశాంత్,గణేష్ లు తెలిపారు. తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్. నేతృత్వంలో ఢిల్లీలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టనున్నారన్నారు.



# మల్టీ లెవెల్ మార్కెటింగ్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- మల్టీ లెవెల్ మార్కెటింగ్ మో సాల పట్ల అప్రమత్తంగా ఉం డాలి
- ప్రజలు గుడ్డిగా మోస పోకుం డా జాగ్రత్తలు పాటించాలి
- ఉట్నూర్ పోలీస్ స్టేషన్‌లో ముగ్గురిపై కేసు నమోదు, ఇద్దరి అరెస్ట్ : ఎఎస్పి కాజల్ సింగ్



**ఆదిలాబాద్ బ్యూరో ఆగష్టు 4, (ప్రజా జ్యోతి)** మల్టీ లెవెల్ మార్కెటింగ్ మో సాల పట్ల అప్రమత్తంగా ఉం డాలని, గుడ్డిగా నమ్మి మోస పోకుండా జాగ్రత్తలు పాటించాలని ఉట్నూర్ ఏఎస్పీ కాజల్ సింగ్ తెలిపారు. ఉట్నూర్ మం డలం షాంపూర్ గ్రామానికి చెందిన మొండే నారా యణ, చౌకటి సంగ్రామ్, మహారాష్ట్ర వని కి చెందిన రితీష్ వాతేకర్‌లు అమాయకుల వద్ద మల్టీ లెవెల్ మార్కెటింగ్ మోసాలను నిర్వహిస్తూ తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపా దించాలనే దురాశతో కొందరు నిందితులు ఇలాంటి మోసాలకు పాల్పడతారని అన్నారు. వాటి వల్ల ప్రజలు అప్రమత్తం గా ఉండాలని ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్ తెలిపా రు. ఆదివారం ఉట్నూర్ లో మ ల్టీ లెవెల్ మార్కెటింగ్ లో డ్రీమ్ డాలర్ లైఫ్ పేరుతో టోకెన్ ప్యాకెట్ అనే అప్లికేషన్ లో ఈ మల్టీ లెవెల్ మార్కెటింగ్ ని జి ల్లా పోలీసులు గుర్తించారని తె లిపారు. ఈ మల్టీ లెవెల్ మా ర్కె టింగ్లో బాధితులు, నిందితు లు అయిన ఇద్దరిని ఉట్నూర్ పోలీస్ స్టేషన్ లో అరెస్టు చేసి ముగ్గురిపై కేసు నమోదు చేయ డం జరిగిందని తెలిపారు. ము ఖ్యంగా మహారాష్ట్ర వణికి చెం దిన రితేష్ వాతేకర్ అనే వ్యక్తి ద్వారా ఊట్నూరు మండలం షాంపూర్ కు చెందిన చౌకటే సంగ్రామ్, మొండే నారాయణ అనే వ్యక్తు లు మల్టీ లెవెల్ మా ర్కెటింగ్ లోని అప్లికేషన్ లో 1500 రూపాయలను కట్టి రిజి స్ట్రేషన్ చేసుకొని, ఈ ఇరువురు నిందితులు ఈ మల్టీ లెవెల్ మోసాల్లో పాలుపంచుకొని దాదాపు 11 మంది వ్యక్తులను ఇందులో చేర్పించి మోసానికి పాల్పడి నట్లు తెలిపారు. ఇలా మోసం చేయడం వల్ల మొదటి వారికి ఒక వ్యక్తికి 500 రూపా యలు చొప్పున వారిపై వారికి కొంత డబ్బు వెళుతుందని విచారణలో తెలిసిందన్నారు. ప్రజలు మల్టీ లెవెల్ మార్కెటింగ్‌పట్ల అప్రమత్తంగా ఉండాలని ఏఎస్పీ తెలిపారు. మల్టీ లెవెల్ మార్కెటింగ్‌లో చివరికి సామాన్య ప్రజలు బాధితులుగా మోసానికి గుర వుతుంటారని, ప్రజలు అత్యాశతో ఉన్న డబ్బులను కూడా పోగొట్టుకోవడం జరుగుతుంద ని, వీటి పట్ల అప్ర మత్తలతో వ్యవహరించాలని, ఇలాంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. ఇంకా బాధితులు ఉన్నట్లయితే జిల్లా పోలీసులు యంత్రాంగాన్ని నిర్భయంగా సంప్రదించాలని తెలి పారు. ఈ అరెస్టులో ఉట్నూర్ సిఐ ఎం ప్రసాద్, ఉట్నూర్ ఎ స్సై ప్రవీణ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్య సేవలు వినియోగించుకోవాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**మంచిర్యాల ప్రతినిధి ఆగస్టు 4 (ప్రజా జ్యోతి)** ప్రజాసంక్షేమంలో భాగంగా ప్రభుత్వం వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, సామాజిక, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యులు, సిబ్బందిని నియమించి అవసరమైన మందులను అందుబాటులో ఉంచి అందిస్తున్న మెరుగైన వైద్య సేవలు ప్రజలు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వర్షాకాలం అయినందున అంటువ్యాధుల వ్యాప్తిని నివారించేందుకు పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. వార్డులు, ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధులలో సమయపాలన పాటించాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. నస్పూర్ మండల కేంద్రంలోని కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయం, మంచిర్యాల పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళ డిగ్రీ కళాశాలను సందర్శించి వంటశాల,మూత్రశాలలు, తరగతి గదులు, హాజరు పట్టికలు, పరిసరాలను పరిశీలించారు. ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యాబోధన అందిస్తుందని తెలిపారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు గల ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఆహారం తయారీ సమయంలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యావసర సరుకులు వినియోగించుకోవాలని తెలిపారు. వర్షాకాలం అయినందున వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల శుభ్రత ఎంతో అవసరమని, విద్యార్థులు ఆహారం, త్రాగునీరు తీసుకునే ముందు తప్పనిసరిగా చేతులు శుభ్రపరుచుకోవాలని తెలిపారు. 10వ తరగతి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించి వివిధ సబ్జెక్టులలో ప్రశ్నలు అడిగి వారి పఠనా సామర్థ్యాలను తెలుసుకున్నారు. మహిళా డిగ్రీ కళాశాలలో డిగ్రీ ప్రథమ సంవత్సరం విద్యార్థినులకు పాఠ్యంశాలు బోధించి ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని సాధించే దిశగా ఏకాగ్రతతో కృషి చేయాలని తెలిపారు.

# ఎమ్మెల్యే పాయల్ శంకర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పీఎం మోడీ, సీఎం రేవంత్



**ఆదిలాబాద్ బ్యూరో, ఆగస్టు 4, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ శాసనసభ్యులు పాయల్ శంకర్ జన్మదిన వేడుకలు సోమవారం అంబరాన్ని తాకాయి. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఆయన నివాసం వద్ద, జిల్లా పార్టీ కార్యాలయం లో, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అభిమానులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా సోషల్ మీడియా ద్వారా పాయల శంకర్ కు హార్థిక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పట్టణం తోపాటు పలు గ్రామాల ప్రజలు, బిజెపి, కార్యకర్తలు అభిమానులు, యువత స్వచ్ఛందంగా కదిలి వచ్చి జన్మదిన వేడుకల్లో పాలుపంచుకున్నారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం అభిమానులతో పండగ వాతావరణం నెలకొంది. టపాసులు పేలుస్తూ స్వీట్లు తినిపిస్తూ కేకులు కట్ చేస్తూ ఎక్కడికక్కడ జన్మదిన వేడుకల్లో యువకులు పాలు పంచుకున్నారు.

### మెగా మెడికల్ క్యాంపు సక్సెస్

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే పాయల శంకర్ క్యాంప్ కార్యాలయం జన్మదిన వేడుకలతో సందడిగా మారింది. బిజెపి, బీజేవైఎం కార్యకర్తలు పాయల శంకర్ అభిమానులు 720 మంది మెగా మెడికల్ క్యాంపులో స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం అందించారు.



# నేడు ఆదిలాబాద్ ఎస్‌టియు భవన్‌లో జాబ్ మేళా

## సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో ఆగస్టు 4, (ప్రజా జ్యోతి)** జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం ఆధ్వర్యంలో నేడు (ఆగస్ట్ 5న) ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఎస్ టియు భవన్ లో ఉదయం 10.30 గంటలకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లుజిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. ఈ జాబ్ మేళాలో దాదాపు 20 ఐటీ,నాన్ ఐటీ కంపెనీలు వివిధ రంగాలలో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు



పేర్కొన్నారు. ఎస్సెస్సి నుండి పిజి వరకూ అర్హత కలిగిన యువతకు టెక్నికల్, నాన్ టెక్నికల్ రంగాల్లో ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయని తెలిపారు. అభ్యర్థుల భాగస్వామ్యాన్ని పెంచేందుకు సంబంధిత అధికారులు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్స్, ఇతర సంస్థల ప్రతినిధులు కృషి చేయాలని ఆయన సూచించారు.

ఆసక్తి గల అభ్యర్థులను ప్రోత్సహించి జాబ్ మేళాలో భాగస్వామ్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఉపాధి కల్పన శాఖ, క్రీడా శాఖ, మున్సిపల్ సమన్వయంతో పనిచేసి కౌంటర్లను ఏర్పాటు చేయాలని, ఎలాంటి లోటుపాట్లకు తావివ్వకుండా ముందస్తు ఏర్పాట్లు చేసి విజయవంతం చేయాలనీ ఆదేశించారు.

# రిమ్స్ ఆసుపత్రిలో బాధితులను పరామర్శించిన సోయం బాపూరావు



**ఆదిలాబాద్ బ్యూరో, ఆగస్టు 4 (ప్రజాజ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం లోని పిప్పల్ ధరి గ్రామానికి చెందిన తొడసం సోనేరావు ఇంట్లో సిలెండర్ పేలి అరుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. దింతో రిమ్స్ లో చికిత్స పొందుతున్న బాధితులను మాజీ ఎంపి, రాజ్ గోండ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూరావు పరామర్శించారు. ఆయన వెంట రాజ్ గోండ్ సేవా సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు సేడ్మకి ఆనంద్ రావు, రాజు యాదవ్ తదితరులు ఉన్నారు.

# కలెక్టర్ రాజర్షి షాకు ఘన సన్మానం



**ఆదిలాబాద్ బ్యూరో ఆగస్టు 4, (ప్రజా జ్యోతి)** హైదరబాద్ రాజ్‌భవన్ లో ఇటీవల జరిగిన నీతి ఆయోగ్ నార్నూర్ బ్లాక్ రాష్ట్ర స్థాయి సంపూర్ణత అభియాన్ సమ్మాన్ సమారోహ్ లో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా స్వర్ణ పతకాన్ని అందుకున్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా ని, జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీమతి శ్యామలాదేవి , జిల్లా అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ ఈ ప్రతిష్టాత్మకమైన అవార్డు అందుకోవడం మన జిల్లాకు గర్వకారణమని ఇది ఒక వ్యక్తిగత విజయంగా కాకుండా, అందరి సమిష్టి కృషి ఫలితంగా సాధించగలిగిన గొప్ప విజయంగా భావిస్తున్నానని అన్నారు. ఇదే స్ఫూర్తితో అందరూ సమన్వయం తో కలిసి పనిచేస్తూ, జిల్లాను అభివృద్ధి మార్గంలో ముందుకు నడిపిద్దామని అన్నారు. వెనుకబడిన అదిలాబాద్ జిల్లా' అనే మాటను రూపుమాపేలా చేయాలనీ, ప్రతి గ్రామం, ప్రతి కుటుంబం అభివృద్ధి చేయడమే మన లక్ష్యం" గా పనిచేయాలని పేర్కొన్నారు. కలెక్టర్ జిల్లా అభివృద్ధిలో ప్రతి ఒక్కరి పాత్రను గుర్తిస్తూ, ఈ సందర్భంగా అధికారులు, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.

# సోమరిపెట్ బస్‌లో ఇద్దరి మహిళల పర్సులు ఎత్తుకెళ్లిన దొంగలు



**ఖానాపూర్ ఆగస్టు 4 (ప్రజాజ్యోతి)** నిర్మల్ జిల్లా ఖానాపూర్ ఆర్టీసీ బస్టాండ్ లో రద్దీగా ఉన్న బస్సు ఎక్కిన ఇద్దరి మహిళల పర్సులు మాయం చేసిన దొంగలు పోలీసుల తనిఖీ దొరకని దొంగ గంటన్నర పాటు ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మండలంలోని సోమరిపెట్ గ్రామానికి చెందిన కొడరీ, మంజుల, ఎడ్ల వనిత,ఖానాపూర్ బస్టాండ్‌లో సోమరిపెట్ కు పోవలసి ఉండగా ఆ బస్సులో ఎక్కారు రద్దీగా ఎక్కుతున్న ప్రయాణికులను అదను చేసుకొని కవర్లలోంచి ఇద్దరు మహిళల పర్సులను దొంగలించారు. మంజుల పార్సులో ఉన్న 11వెల 300 రూపాలు, ఎటిఎం, పాన్ కార్డ్స్, ఫోటోలు ఉండగా మరో మహిళ వనిత పర్సులో ఉన్న 500 రూపాలు, ఆధార్ కార్డ్స్ ఉన్నాయని తెలిపారు. రద్దీగా బస్సుని టార్గెట్గా చేసుకొని దొంగ తనలో జరుగుతున్నాయని ఉచిత బస్సు ప్రయాణం వల్ల మహిళలు కూడా తగు జాగ్రత్తలు లేకుండా ప్రయాణించడం వల్ల ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని పోలీస్, ఆర్టీసీ సిబ్బంది విస్మయం వ్యక్తం చేశారు

## గిరిజన ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు

# నాణ్యమైన భోజనం మెనూ ప్రకారం అందించాలి

## తెలంగాణ రాష్ట్ర ట్రైబల్ వెల్ఫేర్ కమిషనర్ అలుగు వర్షిని



**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 4, (ప్రజా జ్యోతి)** గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులను తమ సొంత పిల్లల్లా భావించి వారికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన మెనూ ప్రకారం తప్పనిసరిగా పౌష్టికార మైన ఆహారము సమయానుకూలంగా అందేలా హెచ్ఎం వార్డెన్లు ప్రత్యేక బాధ్యత తీసు కోవాలని తెలంగాణ రాష్ట్ర ట్రై బల్ వెల్ఫేర్ కమిషనర్ అలుగు వర్షిని సంబంధిత హెచ్ఎంలకు సూచించారు. సోమవారం ట్రైబల్ వెల్ఫేర్ కమిషనర్ కా ర్యాలయం నుండి ఐటిడిఏ పీవోలు, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారినిలు, డిటిడిఓలు, రా ష్ట్రంలోని గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల హెచ్ఎం వార్డెన్లతో వీడియో కాన్ఫ రెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లా డుతూ ఖమ్మం జిల్లా కల్లూరు లోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో ఉదయం అల్పాహారం తిని అస్వస్థకు గురి అయినందున దానికి సంబంధించిన కారణాలను అడిగి తెలుసుకుని ఇకముందు ఇటు వంటి పరిణా మాలు జరగకుండా చూడాలని అన్నారు. ఆశ్రమ పాఠశాలలు, గురుకు లాలలో ఫుడ్ కమిటీ సభ్యు లుగా పిల్లలను నియమించా లని, నెలకు ఒకసారి ఫుడ్ కమిటీని మార్పులు చేయాల ని, పిల్లలకు వడ్డించే ఆహారా న్ని సంబంధిత హెచ్ఎం వార్డెన్ మరియు ఉపాధ్యాయులు టె స్ట్ చేసి ఫుడ్ మంచిగా ఉందని సర్టిఫై చేసి 15 నిమిషాలు తర్వాత పిల్లలకు వడ్డించాలని, దానికి సంబంధించిన రిపోర్టు ఏ రోజుకి ఆ రోజు తనకు పంపించాలని అన్నారు. రాత్రిపూట మిగిలిన ఆహారాన్ని ఎప్పటి కప్పుడు బయటపడేవేయాలని, వంటగది వంట చేసే సిబ్బంది శుభ్రత పాటించా లని, మెస్ కమిటీ సభ్యులు వార్డెన్ ఇచ్చిన సామానులను కరెక్ట్ గా చెక్ చేసుకోవాలని, మూడు రోజులకు ఒకసారి స్టోర్ రూమ్ లోని సామాన్లు చెక్ చేసుకోవాలని, జీసెస్ వారు సరఫరా చేసే సామాన్లు ఎక్స్పైరి డేట్ అయిపోతే వెంటనే తీసివేయాలని, కూరగాయలను జాగ్రత్తగా భద్రపరచాలని, కొత్త మెనూ మరియు సంబంధిత పిహెచ్సి డాక్టర్లు ఎస్సై తాసిల్దారులకు సంబంధించిన ఫోన్ నెంబర్లు పాఠశాల ముందు ప్రదర్శించాలని, హెచ్ఎం వార్డెన్లు ఎవరైనా సెలవు పెడితే తన దృష్టికి మరియు అడిషనల్ సెక్రెటరీ దృష్టికి తీసుకొని వచ్చిన తర్వాతనే సెలవులు పెట్టాలని, ఎం హెచ్ ఎం వార్డెన్ సిబ్బంది అందరూ ఐకమత్యంగా ఉండాలని, సంబంధిత హెచ్ఎంలు ఇన్స్టిట్యూషన్ మొత్తానికి బాధ్యత వహించాలని ఏదైనా ఇన్స్టిట్యూషన్లో పిల్లలు గనుక అస్వస్థతకు గురి అయితే వెంటనే జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవో, సంబంధిత ట్రైబల్ వెల్ఫేర్ అధికారులకు, డిటిడివోలకు, పిల్లల తల్లిదండ్రులకు సమాచారం అందించాలని ఈ లోపల పిల్లలను దగ్గరలో ఉన్న ఆసుపత్రిలో వైద్య చికిత్సలు చేయించాలని, గురుకులాలలో, ఆశ్రమ పాఠశాలల్లో ఏమైనా పోస్టులు ఖాళీగా ఉంటే ఈనెల 14వ తేదీ నాటికి పూర్తి స్థాయిలో భర్తీ చేయాలని, పిల్లలకు మాత్రం ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు. అనంతరం సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి పుష్ప గుప్తా మాట్లాడుతూ గురుకులాలలో కానీ, ఆశ్రమ పాఠశాలలో కానీ వంట చేసే విషయంలో పొరపాట్లు దొరలకుండా జాగ్రత్తలు తీసుకునేలా ప్రిన్సిపాల్ హెచ్ఎం వార్డెన్ లకు ప్రత్యేక సమావేశం పెట్టి ఆదేశాలు జారీ చేస్తామని కమిషనర్ కు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ఇచ్చిన హామీ మేరకు ఆసరా పింఛన్లు పెంచాల్సిందే





- పింఛన్లు పెంచే వరకు ఆందోళన కొనసాగిస్తాం
- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ

**ఆదిలాబాద్ బ్యూరో ఆగష్టు 4, (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఆసరా పింఛన్లు పెంచాల్సిందే నని, ఆ పెన్షన్లు పెంచే వరకు త మ ఆందోళన కొనసాగిస్తూనే ఉంటామని ఎమ్మార్పీఎస్ వ్య వస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ హెచ్చ రిం చారు. సోమవారం అదిలాబాద్ జిల్లా వికలాంగుల చేయూత పెన్షన్ దారుల అదిలాబాద్ జిల్లా సన్నాహక సభ జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా ఎమ్మా ర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పా ల్గొన్నారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మొదటి నెలలోనే చేయూత, ఆసరా పెన్షన్లను చూద్దామని, పెంచుతామని రాష్ట్ర ముఖ్య మంత్రి స్వయంగా ప్రకటన చే శారని, అధికారంలోకివచ్చి,18 నెలలు గడిచినా కూడా హామీ ని ఎందుకు నెరవేర్చడం లేదని ఆయన ప్రశ్నించారు. వికలాం గుల పెన్షన్లు రూ 6000 కు పెం చాలని, వృద్ధులు, వితంతువు లు, ఒంటరి మహిళలు, ఇతర చేయుత పెన్షన్ దారుల పెన్షన్ లన్ని రూ.4,000 పెంచాలని డి మాండ్ చేస్తూ ఈ నెల 13న హైదరాబాద్ లో జరగబోయే మహాగర్జన విజయవంతనికై సోమవారం అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రెవెన్యూ ఫంక్షన్ హాల్ లో వికలాంగులు, చేయూత పెన్షన్ దారుల సన్నా హక మహాసభను నిర్వహించ డం జరిగిందని అన్నారు. ఈ సభకు విహెచ్ పి జిల్లా అధ్య క్షులు కల్లేపల్లి ప్రేమ్ రాజ్ అధ్య క్షత వహించారు. ముఖ్య అతి థిగా పెన్షన్ దారుల ఆశాజ్యోతి పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పా ల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చేయూత పెన్షన్ దారులను ఉద్దేశించి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ప్రసంగించారు. పెన్షన్ల పెంపు గురించి అధికార పార్టీకి చిత్తశుద్ధి లేదని, ప్రతిపక్షాలకు పట్టింపు లేదని విమర్శించారు. పోరాటం తప్ప మరో మార్గం లేదని తెలియజేశారు. కావున ఆగస్టు 13న పెన్షన్ల పెంపు కో సం జరుగుతున్న మహా గర్జన కు పెద్ద ఎత్తున హైదరాబాద్ కు తరలిరావాలని పిలుపునిచ్చా రు. ఈ సభలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ, విహెచ్పిఎస్ సీనియర్ మహబూబ్, కనక కిషన్, షేక్ మైబూబ్ నివర్తి, నాందేవ్, సం తోష్, సురేఖ, దుర్వ , హరూ మాన్ బి, షేక్ మైనుద్దీన్, అన సూయ అప్పటిదాకా ఎమ్మార్పీ ఎస్, ఆసర చేయూత పెన్షన్ దారుల కమిటీలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రోగులకు మందులు ఎల్లకాలం అందుబాటులో ఉంచాలి

### గుడిహత్నూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 4, (ప్రజా జ్యోతి)** ప్రభుత్వ ఆసుపత్రులలో రోగు లకు ఎల్లకాలం మందులు అం దుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశిం చారు. గుడిహత్నూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పిహెచ్ సి ) జిల్లా కలెక్టర్ రాజర్షి షా సోమ వారం రాత్రి ఆకస్మికంగా తని ఖీ చేశారు. ఈ తనిఖీ సంద ర్భంగా కలెక్టర్ వివిధ వార్డు లు, ఔషధ నిల్వ గదులు, వ్యా క్సినేషన్ గది, ప్రసూతి విభా గం, రిజిస్టర్ నమోదు పద్ధతు లు తదితర అంశాలను సమ గ్రంగా పరిశీలించారు. ఆరోగ్య కేంద్రంలో రోగులకు అందుతు న్న వైద్య సేవల నాణ్యత పై అ డిగి తెలుసుకున్నారు. ఔషధా ల లభ్యత, శుభ్రతా ప్రమాణా లు, రోగి రిజిస్టర్లు, నర్సులు, వై ద్యుల హాజరు, రికార్డులు కూ డా పరిశీలించారు. ఈ సంద ర్భంగా ప్రసూతి వార్డులో పే షంట్ తో వచ్చిన వారితో మా ట్లాడుతూ డెలివరి ఎ ప్పుడైం ది, శిశువు ఆరోగ్యంగా ఉన్నా రా, బరువు ఎంత, ఏ ఊరి నుండి వచ్చారు, అందుతున్న సేవలపై , తదితర విష యాల ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ, "ప్రజలకు సమ ర్థవం త మైన, సమయోచిత వైద్య సేవలు అందించాల్సిన బాధ్య త ప్రతి ఆరోగ్య కేంద్రం పై ఉంద న్నారు. మందులు అందు బా టులో ఉంచాలని, ఇండెంట్ పె ట్టాలని తెలిపారు. ఆసుపత్రి లో అవసరమైన మరమ్మత్తు లు చేసుకోవాలనీ, కిటికీ అద్దా లు పగిలి ఉండడంతో రిపేర్ చే యించాలని డిప్యూటి డి ఎం అండ్ హెచ్ ఓ మనోహర్ ను ఆదేశించారు. డాక్టర్ శ్యామ్ సుందర్, స్టాఫ్ నర్స్ తిరుమల రాణి, అటెండర్లు, తదితరులు ఉన్నారు.

# పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకోవాలి: ఎస్పీ

- ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరించిన ఎస్పీ
- బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని పోలీస్ అధికారులను ఆదేశించిన ఎస్పీ



**ఆసిఫాబాద్, ఆగస్టు 4 (ప్రజాజ్యోతి):** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం జిల్లా ఎస్పి కాంతిలాల్ పాటిల్. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఫిర్యాదుదారుల సమస్యలను విని, వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత సర్కిల్ ఇన్స్పెక్టర్ లతో ఫోన్ లో ద్వారా మాట్లాడి సమస్య స్థితిని, పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని ఎస్పి తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నామని పేర్కొన్నారు.